నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 08 గురువారం అక్టోబర్ 2026 సంపుటి : 17 సంచిక :335 పేజీలు 12 వెల : 5/-

## కుమార్తె పెళ్లికి తమిళనాడు సీఎం విజయ్‌ను ఆహ్వానించిన వైఎస్ షర్మిల

- తమిళనాడు సీఎం విజయ్‌తో ఏపీసీసీ చీఫ్ షర్మిల భేటీ
- భర్త అనిల్ కుమార్‌తో కలిసి సీఎంను

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తన కుమార్తె వివాహ వేడుకకు ఆయన్ను ఆహ్వానించేందుకు షర్మిల తన భర్త అనిల్ కుమార్‌తో కలిసి నేడు చెన్నై వెళ్లారు. .

## నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు..

### వాటిని మెడల్స్ గా భావిస్తా

- తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌పై స్పందించిన రాహుల్ గాంధీ
- తనపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని వెల్లడి

నిన్న ఈసీ కార్యాలయం ముట్టడి నేపథ్యంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను తేలిగ్గా తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తన లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఎఫ్ఐఆర్ లు నమోదు చేసుకున్నా తానేమీ వెనుకంజ వేయబోనని, ఆ కేసులను మెడల్స్ గా భావిస్తానని అన్నారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని పునరుద్ఘాటించారు.

# విష్ణువు చివరి అవతారమైన 'కల్కి'గా మోదీ...

### - భూటాన్ ప్రధాని ఆసక్తికర వ్యాఖ్యలు

- ప్రధాని మోదీపై భూటాన్ ప్రధాని పీఎం టోబ్గే ప్రశంసల వర్షం
- 2019లోనే మోదీని విష్ణువు అవతారంగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసుకున్న టోబ్గే
- 'వికసిత్ భారత్' అంటే 'వికసిత్ భూటాన్' కూడా అని వ్యాఖ్య
- ప్రజా జీవితంలో మోదీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వ్యాఖ్యలు




భారత ప్రధాని నరేంద్ర మోదీపై భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే ప్రశంసల వర్షం కురిపించారు. మోదీని తనకు అన్నయ్యగా భావిస్తానని, ఆయనను విష్ణువు అవతారంగా కూడా చూస్తానని చెప్పారు. మోదీ 25 ఏళ్లుగా ప్రభుత్వ అధినేతగా కొనసాగుతూ ప్రజా సేవ చేస్తున్న తీరును కొనియాడారు.మోదీ నాయకత్వంలో పొరుగు దేశాలతో సంబంధాలకు భారత్ ప్రాధాన్యం ఇస్తోందని టోబ్గే పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాల గొంతుకను ప్రపంచ వేదికపై బలంగా వినిపించడంలో మోదీ కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఆఫ్రికన్ యూనియన్‌ను జీ20లో శాశ్వత సభ్యుడిగా చేర్చడంలోనూ ఆయన కృషిని ప్రశంసించారు.మోదీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న టోబ్గే.. ఆయనను చాలాకాలంగా అన్నయ్యగా భావిస్తున్నానని తెలిపారు. తర్వాత ఆయనను మార్గదర్శకుడిగా కూడా చూసినట్లు చెప్పారు. 2019లో మోదీని విష్ణువు అవతారంగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. 2024లో ఢిల్లీలో మోదీని కలిసినప్పుడు తాను గతంలో చెప్పిన మాటల గురించి ఆలోచించానని, తాను తప్పుగా చెప్పలేదని తేల్చుకున్నానన్నారు.విష్ణువు చివరి అవతారమైన కల్కిగా మోదీ కనిపిస్తున్నారని టోబ్గే అన్నారు. అశాంతిని తొలగించి ధర్మాన్ని పునరుద్ధరించి కొత్త మార్పుకు నాంది పలికే అవతారమే కల్కి అని పేర్కొన్నారు.

## రైతుల మోటార్లలో వైర్ల చోరీ.. మూడోసారి కూడా అదే తంతు!

### ఒకే రాత్రి 15 మంది రైతుల మోటార్లు ధ్వంసం

### పులుమామిడిలో వరుసగా మూడోసారి చోరీలు..

గత వారం రోజుల క్రితం కేశవపల్లి 20 మంది రైతుల పొలాల లో కూడా మోటార్ వైర్ల చోరీ

పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలేవని రైతుల ఆవేదన..!!

కేశవ్ పల్లి రైతులు సుమారు 2. లక్షల వరకు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు

పులమామిడిలో రైతుల పరిస్థితి కూడా చాలా నష్టంలో కోరుకుపోయారని తెలిపారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**





మండలంలోని పులుమామిడి. కేశవ పల్లి.గ్రామంలో రైతుల వ్యవసాయ మోటార్లలో కాపర్ వైర్ల చోరీలు మళ్లీ కలకలం రేపాయి. గుర్తుతెలియని దుండగులు రాత్రివేళల్లో పొలాల్లోకి చొరబడి ఒకే రాత్రి సుమారు 15 మంది రైతులకు చెందిన విద్యుత్ మోటార్లను ధ్వంసం చేసి,



అందులోని విలువైన కాపర్ వైర్లను ఎత్తుకెళ్లారు. గ్రామంలో ఈ తరహా చోరీలు జరగడం ఇది మూడోసారి కావడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.రైతులు పొలాల్లో ఏర్పాటు చేసుకున్న మోటార్లను లక్ష్యంగా చేసుకుంటున్న దుండగులు మోటార్లను పగులగొట్టి కాపర్ వైర్లను అపహరిస్తున్నారు. దీంతో మోటార్లు పనిచేయకపోవడంతో పంటలకు సాగునీరు అందించడంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే సాగు ఖర్చులతో సతమతమవుతున్న రైతులకు మోటార్ల మరమ్మతులు, కొత్త వైర్లు ఏర్పాటు చేయడం అదనపు భారంగా మారుతోంది.

**మూడోసారి చోరీలు.. అయినా అడ్డుకట్ట ఏది?**

పులుమామిడి. కేశవపల్లి. గ్రామంలో గతంలోనూ ఇదే తరహాలో మోటార్లలోని కాపర్ వైర్లను దొంగలు అపహరించారు. తాజాగా మరోసారి 15 మంది రైతుల మోటార్లను ధ్వంసం చేసి వైర్లు ఎత్తుకెళ్లడంతో గ్రామంలో వరుసగా మూడోసారి చోరీలు జరిగినట్లయింది. ఈ ఘటనలపై రైతులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు దొంగలను గుర్తించి చర్యలు తీసుకోకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**పొలాలకు వెళ్లాలంటే రైతుల్లో భయం.**

రాత్రివేళల్లో పొలాలకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోటార్లే కాకుండా విద్యుత్ పరికరాలు, కేబుళ్లు కూడా దొంగల లక్ష్యంగా మారడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. వరుస చోరీలు జరుగుతున్నా నిందితులను గుర్తించడంలో జాప్యం ఎందుకని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రాత్రివేళల్లో వ్యవసాయ పొలాల వద్ద గస్తీ పెంచాలని, వరుస చోరీలకు పాల్పడుతున్న దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పులుమామిడి. కేశవపల్లి.రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# కైసర్ నగర్'' అభివృద్ధిలో మరో ముందడుగు.

### కోటి ఇరవై లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

### ఒకవైపు శంకుస్థాపలు... మరోవైపు పాదయాత్రలతో బిజీబిజీగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్





**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్:**

125 – గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. కోటి ఇరవై లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు ఈరోజు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలకు మౌలిక వసతుల కల్పననే తమ మొదటి ప్రాధాన్యతనని, గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కైసర్ నగర్ లో భూగర్భ డ్రైనేజీ, త్రాగునీటి సరఫరా, సిసి రోడ్ల నిర్మాణము, వీధి దీపాల ఏర్పాటును చేపట్టడం జరిగింది. కైసర్ నగర్ అభివృద్ధిలో భాగంగా నేడు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో కైసర్ నగర్ లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి అభివృద్ధి పరుస్తామన్నారు.

అనంతరం సాయిబాబా నగర్, మంజూరు నగర్, సాబీర్ నగర్ లలో ఎమ్మెల్యే పాదయాత్ర నిర్వహించి ప్రజలకు అందుతున్న వసతులు, చేపట్టవలసిన అభివృద్ధిపై ప్రజలతో ముఖాముఖి నిర్వహించి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కైసర్ నగర్ లో...కైసర్ నగర్ లో నిర్వహించిన సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేయగా కాలనీ వాసులు అజయ్ గుప్తా, మసూద్, మామి, నయీముద్దీన్, ఆసిఫ్, శ్రీనివాస్ యాదవ్, ఈశ్వర్ యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొనగా... సాయిబాబా నగర్ లో...సాయిబాబా నగర్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గారు పాదయాత్ర నిర్వహించగా ఎమ్మెల్యే తో పాటుగా కాలనీ వాసులు సాయిబాబా, బాలరాజు, గంగాధర్, శ్రీనివాస్ గౌడ్, రాము, లక్ష్మీ, ఝాన్సీ, అంజనమ్మ, రాజా, శేఖర్ తదితరులు పాల్గొనగా...సాబేర్ నగర్ లో...సాబేర్ నగర్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాదయాత్ర నిర్వహించగా ఎమ్మెల్యే తో పాటుగా కుర్షీదా ఆపా, ఇబ్రహీం ఖాన్, ఉదయ్ భావన్, మహమ్మద్ ఖాన్, వినోద్, కరీముద్దీన్, ఎండీ.అసన్, పింకీ, రవి, కుర్మయ్య, ఉస్మాన్, యూసుఫ్, ఆసిఫ్, బిందు యాదవ్ తదితరులు పాల్గొనగా....ఈ కార్యక్రమంలో ఏఈ కల్యాణ్, వాటర్ వర్క్స్ మేనేజర్ అనూష, విద్యుత్ ఏఈ భార్గవ్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో అలరించిన పోలీస్ ఫ్యామిలీ మీట్

### పోలీసులకు కుటుంబాల సహకారమే కొండంత అండ కామారెడ్డి ఎస్పీ

### పోలీస్ సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ డాన్స్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పోలీస్ ఉద్యోగం అంటే క్రింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు అధికారులు ఎప్పుడు ఎక్కడ ఏమవుతుంది, శాంతి భద్రతలు కాపాడడానికి, పండగ, పబ్బాలు లేకుండా విధి నిర్వహణలో ఉంటూ తమ భార్య పిల్లలకు దూరంగా ఉంటారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, పోలీస్ ఫ్యామిలీ సమావేశం నిర్వహించి అందర్నీ ఆటపాటలతో గడిపారు. పోలీసులతో కలిసి జిల్లా ఎస్పీ నృత్యాలు చేశారు. అంతేకాకుండా పోలీస్ పిల్లలు ఏం చేస్తున్నారు, వారి బాగోలు గురించి తెలుసుకున్నారు. పిల్లల్ని ఉన్నత చదువులు చదివించాలని, తన సహాయం ఎల్లప్పుడు ఉంటుందని పోలీస్ కుటుంబాలకు భరోసా కల్పించారు. మంగళవారం రాత్రి నిర్వహించిన పోలీస్ ఫ్యామిలీ మీట్ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించుకున్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసి పోయి ఒక కుటుంబంలో ఏర్పడి అందరూ సంతోషాలతో గడిపారు. అనంతరం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ,పోలీసు ఉద్యోగం కేవలం ఉపాధి కోసం చేసేది కాదని, అది సమాజ రక్షణకు, ప్రజల భద్రతకు సంబంధించిన గురుతర బాధ్యత అని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు. నిరంతరం ఒత్తిడితో కూడిన విధి నిర్వహణలో ఉండే పోలీసులకు వారి భార్యాపిల్లలు, కుటుంబ సభ్యులు అందించే ప్రోత్సాహం, సహకారమే కొండంత ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని తెలిపారు. కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయతను, అనుబంధాన్ని బలోపేతం చేసే ఉద్దేశంతో 'పోలీసు కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న హోంగార్డు స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు సిబ్బంది అందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ వేడుకకు భారీగా హాజరయ్యారు.ఈ సమ్మేళనంలో ఎస్పీ రాజేష్ చంద్ర స్వయంగా పాల్గొని ప్రతీ పోలీసు కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించారు. వారి కుటుంబ వివరాలు, పిల్లల చదువులు, ఆరోగ్యం మరియు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ ఒకే కుటుంబంగా కలిసి సమయం గడపడం ప్రతి ఒక్కరిలో ఉత్సాహాన్ని నింపింది.ఆటపాటలతో మారిన ప్రాంగణం.. డీజే పాటలకు ఎస్పీ నృత్యం!పోలీస్ సిబ్బంది కుటుంబాల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి ఆనందాన్ని నింపేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా పోలీసులు, పోలీసుల కుటుంబ సభ్యులు బతుకమ్మ పాటలకు ఉత్సాహంగా కోలాటం, నృత్యాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన డీజే పాటలకు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కూడా స్వయంగా సిబ్బంది, వారి పిల్లలతో కలిసి డాన్స్ చేశారు. ఎస్పీ ఎంతో సాదాసీదాగా అందరితో కలసిపోవడంతో ప్రాంగణమంతా కోలాహలం నెలకొంది.



## కీర్తిశేషులు గాజుల అభినయ్ రాజ్ జ్ఞాపకార్థం కొత్త బస్టాండ్ లో భోజన ఏర్పాటు

### కుమారుని జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాలు

**దేవరకొండ నీలగిరి వార్త**



లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఇచ్చిన పిలుపు మేరకు పితృపక్ష వారోత్సవాల్లో భాగంగా పట్టణానికి చెందిన ఫాస్ట్ రీజియన్ చైర్మన్ గాజుల రాజేష్ జోన్ చైర్మన్ లయన్ గాజుల ఉషారాణి గార్ల కుమారుడు గాజుల అభినవ్ రాజ్ జ్ఞాపకార్థం బుధవారం స్థానిక కొత్త బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు ఉచితంగా భోజనాన్ని దంపతులు అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య మాట్లాడుతూ ఇటీవల రాజేష్ దంపతుల కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని పిత్రు వారోత్సవాలలో కుమారుని ఆత్మకు శాంతి చేకూరాలని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. దంపతులు సైతం ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. నేటితో మొదలు మరో రెండు



రోజులు సైతం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సుమారు 200 మందికి అన్నదానం చేయగా బస్టాండ్ లోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు అభినయ్ రాజ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుద్దేటి జంగయ్య, ప్రధాన కార్యదర్శి కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి చిలుకూరి కాశీనాథ్ ,జోన్ చైర్మన్ గాజుల ఉషారాణి ,గాజుల రాజేష్, తిప్పర్తి రుక్మారెడ్డి, అవిరనేని వెంకటేశ్వరరావు, దినేష్, రాజు, నీల బుచ్చయ్య, ఎన్ ఎన్ చారి ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్‌రావును కలిసిన వజ్రమ్మ వెంకటేశం దంపతులు

### చేనేత సొసైటీ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా భేటీ

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 07:**

ఆల్ ఇండియా హ్యాండ్లూమ్స్ వీవర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధుల ఎన్నికల్లో నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన చేనేత సహకార సంఘం అధ్యక్షురాలు కర్నాటి వజ్రమ్మ వెంకటేశం దంపతులు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం మాజీ మంత్రి హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు వారిని అభినందించి, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. చేనేత రంగం అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి కర్ణాటి వెంకటేశం నిరంజన్‌గౌడ్, జగన్, గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకట్ బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, వైద్య సేవలు, సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న సేవలు, మందుల లభ్యత, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతను నిరంతరం పాటిస్తూ, మందులు మరియు ఇతర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



# కాంగ్రెస్ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కమిటీలు

### శాంతిగూడెంలో గ్రామ, యూత్ కాంగ్రెస్, బూత్ కమిటీల ఎన్నిక

### నూతన కమిటీ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే బాలు నాయక్

### పార్టీ బలోపేతానికి సమష్టిగా పనిచేయాలి: ఎమ్మెల్యే బాలు నాయక్

**డిండి నీలగిరి వార్త**

కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు గ్రామస్థాయిలో పార్టీ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేస్తున్నామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల శశిధర్ రెడ్డి సూచనలతో, గ్రామ సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో డిండి మండలం శాంతిగూడెంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ, యూత్ కాంగ్రెస్, కమిటీల ఎన్నికలు నిర్వహించారు.నూతనంగ ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే బాలు నాయక్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

**గ్రామస్థాయిలో పార్టీకి బలమైన పునాది**

కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయి కార్యకర్తలే వెన్నెముక అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య కార్యకర్తలు వారధిగా పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ, యువ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి బూత్‌లో పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

**నూతన కమిటీలకు అభినందనలు**

శాంతిగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా తెల్లూరి వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షులుగా గణితి వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీగా ఏ. విజయా రెడ్డి, ఉపాధ్యక్షులుగా అనంతయ్య ప్లస్ బి, లాలు కోశాధికారిగా గాదె పోల్ రెడ్డి సెక్రటరీగా లితేలూరి శేఖర్ రెడ్డి సహాయ సెక్రటరీగా జున్ను వెంకటేశ్వర రెడ్డి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కొవ్వూరి కోటయ్య, కోల నరసయ్య, ఏ. విజయ రెడ్డి, గణితి శ్రీనివాసులు, కే. నారాయణ రెడ్డి ఎన్నికయ్యారు.యూత్ కాంగ్రెస్ గ్రామ



శాఖయూత్ గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులుగా కొట్టే చంద్రయ్య అధ్యక్షులుగా కొట్టే మణికంఠ ఉపాధ్యక్షులుగా సిహెచ్. హరీష్ రెడ్డి , సహాయ కార్యదర్శిగా లిఎరుకల రామకృష్ణ, కార్యదర్శిగా జిన్నశివకోటి రెడ్డి కోశాధికారిగా ఎరుకల మధు ఎన్నికయ్యారు.యూత్ కార్యవర్గ సభ్యులుగా గుంటక చరణ్ కుమార్ రెడ్డి, కొట్టే అనిల్, అనిశెట్టి కొండల్ ఎన్నికయ్యారు.బూత్ కమిటీ సభ్యులుగా లికోలా పిచ్చయ్య, సిహెచ్. మల్లారెడ్డి, జె. శేఖర్ రెడ్డి, కొట్టే నాగేశ్వరరావు, కొవ్వూరి కొండల్ ఎన్నికయ్యారు.

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరినీ ఎమ్మెల్యే బాలు నాయక్ అభినందిస్తూ, పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గ్రామంలోని ప్రతి కుటుంబంతో అనుసంధానమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నూతనంగా ఎన్నికైన గ్రామ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, బూత్ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### శేరిపల్లి, రత్యతండాలో మహిళా సమాఖ్య భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

### గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే.. అధికారులతో మాట్లాడి పరిష్కారానికి హామీ

### రత్యతండాలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**దేవరకొండ: నీలగిరి వార్త**

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలంలోని శేరిపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని, అనంతరం రత్యతండాలో మహిళా సమాఖ్య భవనాన్ని ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించుకోవడానికి, తమ సమస్యలు, సంఘాల కార్యకలాపాలపై చర్చించుకోవడానికి సరైన వేదికలు లేక మహిళలు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ, వారి సంఘాలను బలోపేతం చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. మహిళా సమాఖ్య భవనాలు అందుబాటులోకి రావడం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, పొదుపు సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.

**మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అండ**

మహిళలను ఆర్థింగా స్వావలంబులుగా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళా సంఘాల ద్వారా పొదుపు, రుణ సదుపాయాలతో పాటు జీవనోపాధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, బ్యాంకు రుణాల ద్వారా చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు సహకరించడం, మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

మహిళల సంక్షేమం కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళల ఆర్థిక స్వావలంబనకు స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, భద్రతతో పాటు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**గ్రామ సమస్యలపై ఆరా**

మహిళా సమాఖ్య భవనాల ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ ఆయా గ్రామాల్లో పర్యటించి గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న రోడ్లు, తాగునీరు, మురికి కాలువలు తదితర మౌలిక సదుపాయాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

**ఇందిరమ్మ ఇంట్లోకి కొత్త అడుగు**

రత్యతండాలో మహిళా సమాఖ్య భవనం ప్రారంభించిన అనంతరం అదే తండాకు చెందిన ఆర్. శిరీష––హన్మంత్ దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. నూతన గృహంలోకి అడుగుపెడుతున్న కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, నియోజకవర్గంలో పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని-ాలు నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో అధికారులతో పాటు వడిత్య పద్మ, వడ్య గోమి, మారుపాకుల సురేష్ గౌడ్, కొర్ర రామ్ సింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, ఆర్. శంకర్ నాయక్, రామావతు శ్రీను, జబ్బర్, బిక్కు, సైదా, రమేష్, జబ్బు అంజి యాదవ్, కోటి, వార్డు మెంబర్లు, గోపుల లింగయ్య, మాల సురేందర్ రెడ్డి, ఇంద్రకంటి యాదవచారి, ఇంద్రకంటి శ్రీనివాసాచారి, గోపాల్ సింగ్, ధరమ్ సింగ్, వడిత్య వెంకటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన ఈవీఎం గోదాము వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కామారెడ్డి జిల్లాలోని ఈవీఎం గోదామును నెలవారీ తనిఖీలో భాగంగా ఎన్నికల విభాగం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గోదాము వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోదాము వద్ద పోలీసు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన బందోబస్తు కొనసాగించాలని సూచించారు. గోదాము పరిసరాలను 24 గంటల పాటు సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

## ఎల్లకొండ గ్రామంలో ఘటన

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతి నిధి



భూమి తమకు దక్కుతుందో లేదోనన్న మనస్థాపంతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన నవాబ్‌పేట మండలం ఎల్లకొండ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై గిరి తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లకొండకు చెందిన జలగం మహేష్ (38) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.మహేష్ తల్లి కుటుంబానికి చెందిన భూమిపై కొంతకాలంగా వారసత్వ హక్కుల వివాదం కొనసాగుతోంది.కుటుంబంలోని మరో ఇద్దరు అక్కాచెల్లెళ్ల వారసులు తమకు కూడా భూమిలో వాటా కావాలంటూ కోర్టును ఆశ్రయించడంతో కేసు కొనసాగుతోంది. దీంతో భూమి తమకు దక్కుతుందో లేదోనని మహేష్ కొంతకాలంగా ఆందోళన చెందుతున్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.మంగళవారం ఉదయం మహేష్ భార్య కవిత పుట్టింటికి వెళ్లగా.. పిల్లలు తేజశ్విని, సుశాంత్ పాఠశాలకు వెళ్లారు.ఇంట్లో ఎవరూ లేని సమయంలో మహేష్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.భూ వివాదం, కోర్టు కేసు కారణంగా మనస్తాపానికి గురై తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని భార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

# నకిలీ జిపిఏలతో కోట్ల విలువైన భూముల కబ్జాకు కుట్ర

## ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

కీసర నీలగిరి వార్త

కీసర: నకిలీ జిపిఏ , తప్పుడు స్థిరాస్తి పత్రాలను ఉపయోగించి విలువైన భూములను అక్రమంగా విక్రయించిన కేసులో ఐదుగురు నిందితులను కీసర పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి క్రైం నెం.414/2025 కింద బి ఎం ఎస్ లోని పలు సెక్షన్లతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.కీసర మండలం చెరియాల గ్రామంలోని సర్వే నంబర్ 94లో ఉన్న సుమారు 18 ఎకరాల 19 గుంటల భూమికి సంబంధిచి ఈ అక్రమ లావాదేవీలు జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అసలు యజమానుల పేర్లతో నకిలీ జిపిఏ సృష్టించి, దానిని ఆధారంగా చేసుకుని పలు ప్లాట్లకు సేల్ డీడ్‌లు రిజిస్టర్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.దర్యాప్తులో భాగంగా బసరికారి శ్రీనివాస్ రావు, బార్లపాటి ఆనంద్, బొర్రా వెంకటేష్, మిర్ సాదిక్ అలీ, రామిడి సత్తి రెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. నకిలీ పత్రాల ఆధారంగా ప్లాట్ల లావాదేవీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.

ప్లాట్ నంబర్లు 21, 28, 38, 59, 129, 145లకు సంబంధించి సేల్ డీడ్‌లు రిజిస్టర్ చేయడంతో పాటు, అనంతరం కొన్ని ఆస్తులకు సేల్ డీడ్‌లు, అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జిపిఏ లావాదేవీలు నిర్వహించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో కొందరు నిందితులు సాక్షులుగా సంతకాలు చేసి నగదు తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.ఈ నేరపూరిత లావాదేవీలలో తటాకం నారాయణ శర్మ, జూపల్లి రవీందర్ మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు విచారణలో వెల్లడైన నేపథ్యంలో వారి పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. నకిలీ పత్రాల తయారీ, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సహకరించిన వ్యక్తులు, ఆర్థిక లావాదేవీలపై పోలీసులు మరింతగా విచారణ చేస్తున్నారు.అరెస్టు చేసిన నిందితులను చట్టప్రకారం కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరికొందరి ప్రమేయం, కొనుగోలుదారుల వివరాలు,




ఇతర ఆస్తి నేరాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలిస్థిరాస్తులు కొనుగోలు చేసే ముందు రెవెన్యూ రికార్డులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా ఆస్తి వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని కీసర పోలీసులు సూచించారు. అనుమానాస్పద స్థిరాస్తి లావాదేవీలు లేదా నకిలీ పత్రాలపై సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కేసును జవహర్‌నగర్ ఏసీపీ ఎస్. చక్రపాణి మార్గదర్శకత్వంలో కీసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బిక్కి రమేశ్, ఎస్‌ఐ ఎస్. అనిల్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ శ్రీధర్ సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఒరిగిన స్తంభానికి కర్ర చేయూత.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.

## మూడు రోజులైనా మరమ్మత్తులు దోచుకొని విద్యుత్ స్తంభం

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారంలో మూడు రోజుల క్రితం వాహనం ఢీకొని విద్యుత్ స్తంభం పక్కకు ఒరిగి పోయింది. వెంటనే స్పందించిన విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒరిగిన స్తంభానికి కర్రలు అడ్డంగా పెట్టి తాత్కాలిక మరమ్మత్తులు చేసి వెళ్లిపోయారు. నిత్యం రద్దీగా ఉండే సూరారం కాలనీ రోడ్లో వేలమంది ప్రయాణిస్తూ ఉంటారు. కానీ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఒరిగిన స్తంభాన్ని పునరుద్ధరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సింది పోయి మూడు రోజులు అయినా అటువైపు చూడడం లేదంటేఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుంది. విద్యుత్ ప్రవహించే స్తంభం ప్రజలపై పడితే ఎంత ప్రాణా నష్టం సంభవిస్తుందో ఊహించగలం. ప్రజల ప్రాణాలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్థానిక విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాగే స్తంభానికి పరమత్తులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు...




# ప్రభుత్వ స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించడం పై రవియాదవ్ ధ్వజం..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..

సురభి కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంపాపిరెడ్డి కాలనీని పీజేఆర్ తన తండ్రి పేరుతో స్థాపించిన నాటి నుంచి ఎంతోమంది ప్రముఖ నాయకులు ఈ ప్రాంతానికి వచ్చారు. అయితే ఇప్పటివరకు ప్రభుత్వ స్థలాల్లో వ్యక్తిగతంగా ఎవరి విగ్రహాలనూ ఏర్పాటు చేసిన సందర్భాలు లేవు.అయితే సురభి కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం ప్రభుత్వ ఆస్తి అయిన నేపథ్యంలో, మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ తన భార్య విగ్రహాన్ని అక్కడ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఉద్యమకారుడు కానప్పుడు, ప్రభుత్వ భూమిలో ఆయన విగ్రహాన్ని ఎలా నిర్మించగలరు? ఆమె దేశం కోసం లేదా రాష్ట్రం కోసం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధురాలా? అలా కాకపోతే ప్రభుత్వ పాఠశాల స్థలంలో ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఏ ప్రాతిపదికన అనుమతి ఇచ్చారు?ప్రజా సేవకు గుర్తింపుగా విగ్రహాలు ఏర్పాటు చేయడంపై నిబంధనలు, ప్రభుత్వ అనుమతులు, సంబంధిత అధికారిక నిర్ణయాలు ఏమిటో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని రవి యాదవ్ డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూమి ప్రజల అవసరాల కోసం ఉండాలి. వ్యక్తిగత స్థలంలో విగ్రహం ఏర్పాటు చేసుకోవాలనుకుంటే ప్రైవేట్ స్థలంలో, చట్టబద్ధమైన అనుమతులతో ఏర్పాటు చేసుకోవాలి కానీ ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించకూడదు అని ఆయన స్పష్టం చేశారు.ఈ విగ్రహం ఏర్పాటుకు ఎవరు అనుమతి ఇచ్చారు? ఏ నిబంధనల ప్రకారం అనుమతి ఇచ్చారు? ఈ ఏర్పాటుకు ఎవరు మద్దతు ఇస్తున్నారు? ప్రభుత్వ స్థలాల పరిరక్షణ



కోసం స్థానిక ప్రజల ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలి.మారబోయిన రవి యాదవ్ డిమాండ్ 24 గంటల్లోపు సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే విగ్రహం ఏర్పాటును నిలిపివేసి తగిన చర్యలు తీసుకోవాలి.లేనిపక్షంలో ఈ అంశాన్ని సంబంధిత అధికారులతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం దృష్టికి అధికారికంగా తీసుకెళ్లి, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం తదుపరి చర్యలు చేపడతామని రవి యాదవ్ తెలిపారు.

# టీఎస్ఐఐసీ కాలనీలో ఘనంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం





నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్:సూరారం డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మరియు డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన, ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే గౌరవ కేపీ వివేకానంద హాజరై, అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచిస్తూ కార్యక్రమానికి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా ఫారం--18 ద్వారా తమ పేరును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల ఓటు ఎంతో కీలకమని, ప్రతి అర్హుడికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, మహిళా అధ్యక్షురాలు హేమ లతా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి బసిరుద్దీన్ , ఫిరోజ్ చెక్క సురేష్ దొడ్ల శ్రీనివాస్ , లక్ష్మీనారాయణ సురేష్ చంద్రశేఖర్ రెడ్డి సుధాకర్ రెడ్డి సాయిబాబా రోషన్ లావణ్య షైనాజ్ బేగం నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల సేవా గుణం అభినందనీయం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త :

టాఫిక్ పోలీసులు అనగానే చలాన్ లు వసూలు చేస్తారనే అపవాదు ఉంది. కానీ వారిలో మరో సేవా గుణం కూడా ఉంది అనే విషయం చాలా మందికి తెలియదు. చలాన్ లే కాదు పాడై పోయిన రోడ్లు కూడా వేస్తామని మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు నిరూపిస్తున్నారు.ట్రాఫిక్ నియంత్రణతో పాటు వాహనదారులకు, పాదచారులకు సహాయం చేస్తూ ట్రాఫిక్ పోలీసులు సేవా దృక్పథంతో విధులు నిర్వహిస్తున్నారు. ఎండ, వర్షాన్ని లెక్కచేయకుండా రోడ్లపై ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో వాహనదారులకు మార్గనిర్దేశం చేయడంతో పాటు వృద్ధులు, విద్యార్థులు, మహిళలకు సహాయం అందిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసుల సేవా గుణాన్ని ప్రజలు అభినందిస్తున్నారు.




# నాగర్‌కర్నూల్ డిపోలో ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

## బాణం గుర్తుకు ఓటేసి గెలిపించాలని

## ఆర్టీసీ ఉద్యోగులకు ఎమ్మెల్సీ

నీలగిరి వార్త :

విజ్ఞప్తి డిపోలోని అన్ని సెక్షన్ల ఉద్యోగులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్సీ టీజీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని వెల్లడి ఉద్యోగుల పెండింగ్ బకాయిలను పూర్తిగా చెల్లిస్తామని ఎమ్మెల్సీ హామీ రిటైర్మెంట్ అయిన ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలను సైతం చెల్లిస్తామని ప్రకటన రాబోయే రోజుల్లో ఆర్టీసీలో బస్సుల సంఖ్య పెంచుతామని వెల్లడి డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌ల నియామకాలు చేపడతామని హామీ మహబూబ్‌నగర్ రీజియన్ జిల్లా అధ్యక్షులు వి.ఎస్. నారాయణ అధ్యక్షతన సమావేశం ఎన్నికల్లో బాణం గుర్తుకు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం నాయకుల విజ్ఞప్తి ఆర్టీసీ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని సీపీఎం నాయకుల హామీ కార్యక్రమానికి హాజరైన సీపీఎం నాయకులు ఆరు శ్రీనివాస్ డిపో చైర్మన్ పరుశురాం, డిపో అధ్యక్షులు బాబురావు, కార్యదర్శి పెంటయ్య తదితరుల పాల్గొనడం పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు, ఆర్టీసీ సిబ్బంది పద్మ, నిర్మల, వరలక్ష్మి, చంద్రకళ, మాధవి, వెంకటమ్మ, శోభ, మహేశ్వరి, సువర్ణ, కళావతి, స్వరాజ్యలక్ష్మి, నాగమణి, శ్రీదేవి, వరదనమ్మ తదితరులు పాల్గొన్నారు రాము, వెంకటేష్, వంశీధర్‌రావు, బాలరాజు, వివిగౌడ్, నంది లక్ష్మయ్య, డీఎస్ నారాయణ, వెంకటేశు, వేణుగోపాల్, నరసింహ తదితరుల హాజరు డిపోలో ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం బాణం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆర్టీసీ ఉద్యోగులకు ఎమ్మెల్సీ విజ్ఞప్తి డిపోలోని అన్ని సెక్షన్ల ఉద్యోగులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్సీ టీజీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని వెల్లడి ఉద్యోగుల పెండింగ్ బకాయిలను పూర్తిగా చెల్లిస్తామని ఎమ్మెల్సీ హామీ రిటైర్మెంట్ అయిన ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలను సైతం చెల్లిస్తామని జిల్లా అధ్యక్షులు వి.ఎస్. నారాయణ అధ్యక్షతన చైర్మన్ పరుశురాం, డిపో అధ్యక్షులు బాబురావు, కార్యదర్శి పెంటయ్య తదితరుల పాల్గొనడం పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు, ఆర్టీసీ సిబ్బంది పద్మ, నిర్మల, వరలక్ష్మి, చంద్రకళ, మాధవి, వెంకటమ్మ, శోభ, మహేశ్వరి, సువర్ణ, కళావతి, స్వరాజ్యలక్ష్మి, నాగమణి, శ్రీదేవి, వరదనమ్మ తదితరులు పాల్గొన్నారు రాము, వెంకటేష్, వంశీధర్‌రావు, బాలరాజు, వివిగౌడ్, నంది లక్ష్మయ్య, డీఎస్ నారాయణ, వెంకటేశు, వేణుగోపాల్, నరసింహ తదితరుల హాజరు

# పోలవరం-కొవ్వూరు రహదారి అలైన్‌మెంట్ మార్చాలి: ఎంపీ పురందేశ్వరికి వినతి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు: పోలవరం నుండి కొవ్వూరు వరకు నిర్మించ తలపెట్టిన నాలుగు వరుసల రహదారి నిర్మాణంలో భాగంగా చేపట్టిన సర్వే అలైన్‌మెంట్‌ను మార్చాలని, రహదారిని గోదావరి గట్టు పక్కనుంచి నిర్మించాలని కొవ్వూరు పట్టణవాసులు కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా ఇటీవల కొవ్వూరు గోదావరి గట్టు నుండి అధికారులు సర్వే చేసి కొలతలు తీసుకున్నారు. ఈ సర్వే కారణంగా కొవ్వూరు పట్టణంలోని 4వ వార్డులో దశాబ్దాలుగా నివసిస్తున్న పలువురు తమ నివాసాలను కోల్పోయే ప్రమాదం ఉందని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ రోడ్డు నిర్మాణం వల్ల కొవ్వూరుతో పాటు అరికిరేవుల, కుమారదేవం, చిడిపి, బల్లిపాడు తదితర గ్రామాల ప్రజలు కూడా తీవ్రంగా నష్టపోతారని పేర్కొంటూ బుధవారం కొవ్వూరు 4వ వార్డు ప్రజలు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని కలసి వినతిపత్రం అందజేశారు. గోదావరి నదికి, గట్టుకి మధ్య ఉన్న ఖాళీ ప్రదేశంలో రోడ్డును నిర్మిస్తే ఇళ్ల తొలగింపు సమస్య తలెత్తదని వారు తమ వినతిపత్రంలో స్పష్టం చేశారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడుతానని ఎంపీ పురందేశ్వరి తెలిపారని నాయకులు తెలియజేశారుఈ సందర్భంగా లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ బొంత శ్యామ్ రవిప్రకాష్ మాట్లాడుతూ.. అభివృద్ధికి ఎవరూ వ్యతిరేకం కాదని, అయితే కొవ్వూరు పట్టణంలోని 4వ వార్డు ప్రజలు దశాబ్దాలుగా ఇక్కడే నివాసముంటున్నారని, ఇప్పుడు వారి ఇళ్లను కోల్పోతే రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి గట్టు పక్కన, నదికి గట్టుకి మధ్య ఉన్న ప్రాంతం గుండా రోడ్డు వేస్తే ప్రజలకు ఎలాంటి నష్టం జరగదని, అధికారులు మరియు ప్రభుత్వం వెంటనే స్పందించి సర్వే మార్పుపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబొంత కిషోర్



చెల్లె శేఖర్ గారపాటి రవి కిషోర్ నక్కప్రభాకర్ రావు జొన్నకూటి సురేష్ కాట్రు కృపా శేఖర్ గారు చింతాల రఘు ఏలేపే పోసి రత్నం పాతాళ రవీంద్ర గౌతం. రాజు కవులూరి తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ అచ్యుతరాయుడు కుటుంబానికి రూ. 6.60 లక్షల ఆర్థిక సాయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం పెనకనమెట్ట గ్రామానికి చెందిన సీనియర్ జనసేన పార్టీ నాయకుడు అచ్యుతరాయుడు అకాల మరణం చెందడంతో, వారి కుటుంబానికి జనసేన పార్టీ కొండంత అండగా నిలిచింది. కష్టకాలంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు పార్టీ శ్రేణులు, జనసైనికులు ముందుకొచ్చి మొత్తం రు 6, లక్షల 60 వేలు ఆర్థిక సాయాన్ని సమకూర్చారు.కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ టి.వి. రామారావు ఆధ్వర్యంలో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ సాయాన్ని అచ్యుతరాయుడు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇందులో జనసేన పార్టీ యుకే సైనికులు అందించిన 5 లక్షల ఆర్థిక సాయంతో పాటు, కొవ్వూరు నియోజకవర్గ జనసైనికులు తమ వంతుగా సేకరించిన 1, లక్ష 60, వేలు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ టి.వి. రామారావు చేతుల మీదుగా ఈ చెక్కులను బుధవారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందించారు. క్లిష్ట సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి భరోసానిచ్చిన జనసేన పార్టీకి, యుకే సైనికులకు ఇంచార్జ్ టీవీ రామారావుకు మరియు స్థానిక జనసైనికులకు అచ్యుతరాయుడు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## బతుకమ్మ పండగ ఏర్పాట్లు చేయాలని, వార్డులలో సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బతుకమ్మ పండగ ఏర్పాట్లు చేయాలని, వార్డులలో సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ అందుబాటులో లేని కారణంగా టిపిఓ కి బీజేపీ కౌన్సిలర్ ల వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో బతుకమ్మ పండగ సందర్భంగా విలీన గ్రామాలతో పాటు, పట్టణంలో బతుకమ్మ ఆడే ప్రదేశాలలో చెత్త తీసివేసి మొరం పోయించి రాత్రి పూట విద్యుత్ బల్బులు వెలిగేలా ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో బోనాల పండగకి గాని, వినాయక చవితికి కానీ ఏర్పాట్లు చేయలేదని కనీసం మహిళల పండగ అయిన బతుకమ్మ పండగకి అయినా మెరుగైన సదుపాయాలు కల్పించాలని అన్నారు. అంతే కాకుండా వార్డులలో నెలకొన్న కొన్ని సమస్యల పరిష్కారం చేయాలని విన్నవించడం జరిగింది.



## రాజంపేట వ్యవసాయ విస్తరణ అధికారి ఉరి వేసుకొని ఆత్మహత్య

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లాలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన బుధవారం వెలుగు చూసింది. కామారెడ్డి జిల్లా రాజంపేట్ మండలం తలమడ్లకు చెందిన సావుసాని శ్యాంసుందర్ రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో ఉరి వేసుకుని బలవన్మరనానికి పాల్పడ్డారు. శ్యాంసుందర్ రెడ్డి రాజంపేట్ మండలంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా పని చేస్తున్నారు. బుధవారం ఉదయం విధులకు వెళ్తున్నానని శ్యాంసుందర్ రెడ్డి ఫోన్ కొద్ది నిమిషాలకే స్విచ్చాఫ్ రావడంతో తండ్రి కృష్ణారెడ్డితో పాటు కుటుంబ సభ్యులు అతని కోసం గాలించారు. వారి వ్యవసాయ క్షేత్రంలోనే ఉన్న రూంలో ఉరి వేసుకున్న విషయాన్ని గుర్తించారు. ఈ మేరకు రాజంపేట్ పోలీసులకు సమాచారం అందించారు.

## జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆర్సెటి నందు జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కొరకు కామారెడ్డి జిల్లాలోని మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ డైరెక్టర్ అమర్ సింగ్ తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం జ్యూట్ బ్యాగు తయారీ శిక్షణ కోర్సును ఈ నెలలో ప్రారంభిస్తున్నట్లు, జిల్లాలోని నిరుద్యోగ మహిళలందరూ ఈ శిక్షణను ఉపయోగించుకోవాలనీ కోరారు. దరఖాస్తు కొరకు ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, పదవ తరగతి ఉత్తీర్ణత మేమో జిరాక్స్, 5 ఫోటోలతో నసురుల్లాబాద్ లోని ఆర్సెటి కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 9247540478 కు సంప్రదించాలన్నారు.

## ఇంటి పెరట్లో తోటల పెంపకం పై అవగాహన

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు ఇంటి పెరటి తోటల ద్వారా ఆకుకూరలు కూరగాయలు సాగు చేసుకునేలా అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఇంటివద్దె పలు రకాల ఆకుకూరలు కూరగాయలు పండించుకుని వాటిని వినియోగించడం ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకో వచ్చు అని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వరలక్ష్మి తెలియచేసారు. ఆ గ్రామం లో సీనియర్ నాయకులు కైగాల శ్రీనివాస్ సహకారంతో వివిధ రకాల ఆకుకూరలు కూరగాయలు విత్తనాలను ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది ప్యాకింగ్ చేశారు. అనంతరం గ్రామ పెద్దలు నాయకులు చేతులమీదుగా మహిళా సంఘాల సభ్యులకు విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. మంచి ఆహారశీ తిని ఆరోగ్యంగా ఉండాలని సీనియర్ నాయకులు తెలియచేసారు. ఇంటి పెరట్లో సేంద్రియ పద్ధతుల్లో కూరగాయలు సాగు చేయడం వల్ల ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటు లో ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మణికంఠ, వెంకటలక్ష్మి, స్పందన, ఎ.పి.ఎం మంగయమ్మ మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.





## చింతలపూడి ఎత్తిపోతల పథకంలో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం, రాగి వైర్ మాయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడిపూడి వద్ద గల చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రాంగణంలో దుండగులు రెచ్చిపోయారు. ప్రాజెక్టుకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తీవ్రంగా ధ్వంసం చేసి, అందులోని సుమారు 600 మీటర్ల పొడవైన రాగి వైండింగ్ వైర్‌తో పాటు పెద్ద ఎత్తున ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్‌ను దొంగిలించారు. రాత్రి విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డు రాపాక వెంకట్రావు ఈ చోరీని గమనించి వెంటనే అధికారులకు సమాచారం అందించారు. దీంతో మేఘా ఇంజనీరింగ్ ఉ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి కేత ప్రసాదరావు తాళ్లపూడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై తాళ్లపూడి సబ్ ఇన్స్పెక్టర్ టి. రామకృష్ణ కేసు నమోదు చేసి, దొంగలను పట్టుకునేందుకు దర్యాప్తు చేపడుతున్నారు.



## వీఓఏల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరులోని టీడీపీ కార్యాలయంలో బుధవారంఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును వెలుగు వీఓఏలు కలసి వినతిపత్రం అందజేసింది. గ్రామీణ ప్రాంతాల్లో పొదుపు మహిళల అభివృద్ధికి, మహిళా సాధికారతకు వీఓఏలు అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించిన ఎమ్మెల్యే, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూల పరిష్కారం లభించేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పెరిగిన జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాల పెంపు, హెచ్ఆర్ పాలసీ అమలు, పెండింగ్ వేతనాలు మరియు ఇన్సెంటివ్‌ల తక్షణ విడుదల, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్, ఉద్యోగ భద్రత కల్పించాలని వీఓఏలు ఎమ్మెల్యేను కోరారు. . ఈ కార్యక్రమంలో వీఓఏ సంఘ ప్రతినిధులు బేబీ, లత, శ్రీదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## వీబీ--జీ రామ్‌జీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : గ్రామీణ ప్రాంతాల పురోగతిలో కీలక పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందిస్తున్న వీబీ--జీ రామ్‌జీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తినాయకత్వం వహించి సహకారం అందిస్తానని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో గత 20 సంవత్సరాలుగా నిరంతర సేవలు అందిస్తున్న వివిధ హోదాల ఉద్యోగుల బృందం బుధవారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించింది.గ్రామీణ పేదరిక నిర్మూలన, అభివృద్ధి కార్యక్రమాల్లో అహర్నిశలు శ్రమిస్తున్న తమకు గత ఏడేళ్లుగా జీతభత్యాల పెంపు లేకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని, తగిన ఉద్యోగ భద్రత కల్పించి తమ కుటుంబాలకు ధీమా ఇవ్వాలని ఉద్యోగులు ఈ సందర్భంగా అభ్యర్థించారు. ఉద్యోగుల వేదనను, విజ్ఞప్తులను సానుకూలంగా ఆలకించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో ఉన్న ఉద్యోగుల సంక్షేమం ఎంతో ముఖ్యమని, వారి న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, సంబంధిత ఉన్నతాధికారుల ముందుకు తీసుకెళ్లి త్వరితగతిన సానుకూల నిర్ణయం వచ్చేలా చొరవ చూపుతానని తెలిపారు .

ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఏపీవో జేవీ రమణ, చాగల్లు ఏపీవో డి. రమణయ్యలతో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు ఏ. శ్రీనివాస్, ఈ. రామయ్య, జి. రమేష్, బి. నాగేశ్వర తదితర ఉద్యోగులు పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



## విలోచవరం ఆలయాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గా రవికుమార్

**నీలగిరి వార్త:**

మంథని మండలం విలోచవరం గ్రామంలోని ప్రముఖ పురాతన దేవాలయాలైన శ్రీ పర్వతాల మల్లికార్జున స్వామి, శ్రీ రామాలయం, శ్రీ సాయిబాబా ఉమ్మడి ఆలయాల అభివృద్ధి కోసం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం దేవాలయ ఆవరణలో గ్రామ పెద్దలు, రైతులు, ముని రాజమల్లు గౌడ్, పుట్ట సంతోష్, బోగిరి కార్తీక్, కొరవేణి మధుకర్, ఎరుకల సుధాకర్, కొండ దేవేందర్, తోటపెల్లి ప్రశాంత్, గుర్రాల సంతోష్, కౌటం రాజేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ, పురాతన ఆలయాల అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అఖిలపక్ష భారీ పాదయాత్ర.

## రాహుల్ గాంధీ అరెస్టు కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ఠం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఓటు చోరీ, ఎన్నికల అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి: ఎమ్మెల్యేలు ప్రకాష్ రెడ్డి, యశ్వసి నిరెడ్డి, నాగరాజు, గుండు సుధారాణి,, ఝాన్సీ రెడ్డి, అఖిపక్ష నాయకులు శ్రీనివాస రావు, బస్మియా, సాగర్, సత్యనారాయణ, నవీద్ జిల్లా అధ్యక్షుడు అయూబ్ వరంగల్ ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల సహకారంతో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బుధవారం వరంగల్‌లో భారీ అఖిలపక్ష పాదయాత్ర నిర్వహించారు. వరంగల్ పోచమ్మైదాన్ సెంటర్ నుంచి కాశీబుగ్గ అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన ఈ పాదయాత్రలో పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కె.ఆర్. నాగరాజు, పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, కుడా చైర్మన్ శ్రీమతి గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత కోసం నినాదాలు చేస్తూ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్ర అనంతరం కాశీబుగ్గ అంబేద్కర్ సెంటర్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అయూబ్ గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి ఓటు ప్రజల హక్కుకు ప్రతీక అని అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఓటు చోరీ, ఎన్నికల అక్రమాలకు సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ వ్యవహారశైలిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని, ఓటు హక్కును కాపాడే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అయూబ్ గారు స్పష్టం చేశారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ అరెస్టు కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట అని నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం ప్రశ్నించే గొంతులను అణచివేయడం సరికాదని, కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో నాయకులు "ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి – – ఓటు హక్కును పరిరక్షించాలి", "ఓటు చోరీని అరికట్టాలి", "సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండేలా ఎన్నికల వ్యవస్థ




పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఓటు చోరీ, ఓటర్ల జాబితాలో అక్రమాలు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై తలెత్తిన అనుమానాలు, ఆరోపణలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీతో పాటు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు, ప్రజాస్వామ్యవాదులు కలిసి ప్రజల హక్కుల కోసం తమ ఉద్యమాన్ని కొనసాగిస్తారని తెలిపారు. ఓటు హక్కును కాపాడటం, రాజ్యాంగ విలువలను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఎమ్మెల్యేలు, అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సీపీఐ రాష్ట్ర నాయకులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, బస్మియా, ాఖజ× (జ) అడ్డుల సత్యనారాయణ, అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ నాయకులు నవీద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్, ఎస్టీ సెల్ చైర్మన్ రవీందర్ నాయక్, బీసీ సెల్ చైర్మన్ ఓర్సు తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కరుణాటి పార్వతమ్మ, పీఏసీఎస్ చైర్మన్లు అబ్బిడి రాజిరెడ్డి, పిన్నింటి అనిల్ రావు, అత్తి కుమారస్వామి, మండల అధ్యక్షులు ఇస్లావత్ సావిత్రి, పోశాల వెంకన్న, దాడి శివ, రవికుమార్, టౌన్ అధ్యక్షుడు ఈగ దామోదర్, డివిజన్ అధ్యక్షులు జన్ను అరుణకర్, సయ్యద్ ఇంతియాజ్, అశోక్, మొహమ్మద్ జానీ, పసునూరి శ్రావణ్ తదితరులతో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, డివిజన్, గ్రామస్థాయి నాయకులు, చైర్మన్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన, మహిళా నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్ లో నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ ర్యాలీ లో పాల్గొన్న.

## కాకతీయ పట్టణాభివృద్ధి కూడా చైర్ పర్సన్ గుండు సుధారాణి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజాస్వామ్య పరిరక్షణ వారం కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున ఏఐసీసీ, టి పి సి సి ఆదేశాల మేరకు వరంగల్ డిసిసి అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్ నుండి కాశిబుగ్గ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ ర్యాలీ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు, పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు శ్రీమతి ఝాన్సీ రెడ్డి, వరంగల్ డిసిసి అధ్యక్షులు శ్రీ మహమ్మద్ అయుబ్ తో కలిసి కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్ పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జి.డబ్ల్యూ.ఎం.సీ. మాజీ మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ఇండియా కూటమికి సంబంధించిన వరంగల్ జిల్లా అఖిలపక్ష నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.

## బిఆర్ఎస్, బీజేపీ నాయకుల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పరకాల నియోజకవర్గ పరిధిలోని సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల నియోజకవర్గ పరిధిలోని సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల్లో సోషల్ మీడియా అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత విస్తృతంగా చేరవేయడంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్లు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, రైతులు, మహిళలు, యువత, పేదల కోసం అమలు చేస్తున్న పథకాలను వాస్తవాలతో కూడిన సమాచారంతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు, తప్పుడు ఆరోపణలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటికి సోషల్ మీడియా వేదికగా సమర్థవంతంగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేయడమే లక్ష్యంగా సోషల్ మీడియా నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. సోషల్ మీడియా కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.




# బతుకమ్మ, దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు.

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పనిచేయాలి.

## జిడబ్ల్యూఎంసి కమిషనర్ టి. వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అక్టోబర్ 10వ తేదీ నుంచి బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, గతంలో మాదిరిగానే నగరంలోని ఆయా ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ, దసరా పండుగల నిర్వహణకు పకడ్బందీగా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఉత్సవాల ఏర్పాట్లపై కమిషనర్ వెంకన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూజీ డబ్ల్యూ ఎం సి పరిధిలోని 66 డివిజన్లలో బతుకమ్మ వేడుకలు జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఈ నెల 18న బతుకమ్మ, 20న దసరా పండుగల వేడుకలు జరిగే పద్మాక్షి, భద్రకాళి, వేయి స్తంభాల గుడి, గుండుచెరువు, బంధం చెరువు, పెద్దచెరువు, హసన్‌పర్తి, ఉర్స్ గుట్ట రంగసాయిపేట, శివనగర్, తోట మైదాన్, చిన్నవడ్డేపల్లి, కాశీబుగ్గ తదితర ప్రాంతాల్లోతదితర ప్రాంతాల్లో ప్రజల రద్దీకి అనుగుణంగా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఫాగింగ్, శానిటేషన్ స్ప్రేయింగ్ చేపట్టడంతో పాటు అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. సద్దుల బతుకమ్మ రోజున నిమజ్జన ప్రాంతాల్లో అదనపు పారిశుద్ధ్య సిబ్బందితో పూలు, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. వీధి దీపాల మరమ్మతులు, హైమాస్ట్ లైట్లు, పార్కింగ్ ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయాలని, భద్రకాళి, పద్మాక్షి, వేయి స్తంభాల గుడి, రంగసాయిపేట, శివనగర్, తోట మైదాన్, చిన్నవడ్డేపల్లి, కాశీబుగ్గ తదితర పరిసరాల్లో అదనపు వెలుగులు కల్పించాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీరు, పార్కింగ్ వసతులు కల్పించాలని, అవసరమైన చోట గ్రావెల్, మట్టి ఫిల్లింగ్



చేసి పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేయాలని అన్నారు. ఉత్సవాల ప్రారంభానికి ముందే 'గుర్రపు డెక్క తొలగించి ప్రధాన ప్రాంతాలన్నింటినీ పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని కమిషనర్ స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ఉత్సవ వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డీఎఫ్ఓ శంకర్‌లింగం, ఎస్ఎఫ్ఓ రాజేశ్వరరావు, ఈఈలు రవికుమార్, సంజయ్‌కుమార్, మహేందర్, ఎంటమాలజిస్ట్ రజని తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ అపెక్స్ కమిటీ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న.

## జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ టి వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బుధవారం న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన నేషనల్ అపెక్స్ కమిటీ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ వివిధ అభివృద్ధి పథకాలు, నిధుల వినియోగం, కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనలు, పురోగతి తదితర అంశాలపై కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సతేంద్ర సింగ్ మునిసిపల్ కమిషనర్లతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ప్రాజెక్టుల పురోగతి, కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనల సమర్పణ, నిధుల వినియోగం, అమలు స్థితిగతులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ పురోగతిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. క్యాంప్ కార్యాలయం నుండిజీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ తయారీ, టెండర్ ప్రక్రియ, ప్రాజెక్ట్ అమలు ప్రణాళిక, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ నిధుల వినియోగం, తదుపరి కార్యాచరణ తదితర అంశాలను కేంద్ర అధికారులకు వివరించారు. ప్రాజెక్టును నిర్దేశిత విధానాల ప్రకారం ముందుకు తీసుకెళ్లేందుకు చేపడుతున్న చర్యలను వివరించారు. వరంగల్ నగరంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమగ్ర మురుగునీటి పారుదల వ్యవస్థను అభివృద్ధి చేయడంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కీలకమని, ప్రాజెక్టు అమలుతో నగర పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ రంజిత్, జీడబ్ల్యూఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, డీఈ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి.

## వరంగల్ సీపీ ఎన్. శ్వేత

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

–"ఆగండి... ఆలోచించండి... అడుగువేయండి" –సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ పోస్టర్ల ఆవిష్కరణ.

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఈ అక్టోబర్ నెలను సైబర్ మోసాలపై అవగాహన కల్పించే నెల గా ప్రకటించి, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత సూచించారు. ఫోన్ కాల్స్, ామీాలు, ఔష్ట్ఫ్రాూజూజూ మెసేజ్‌లు, ఈ–మెయిల్స్ లేదా అనుమానాస్పద లింకులు వచ్చినప్పుడు "ఆగండి... ఆలోచించండి... ధృవీకరించండి" అనే విధానాన్ని పాటించాలని తెలిపారు. , బ్యాంక్ ఖాతా బ్లాక్, లాటరీ, ఉద్యోగ అవకాశాలు, పెట్టుబడులపై భారీ లాభాలు వంటి పేర్లతో వచ్చే మోసపూరిత కాల్స్, సందేశాలను నమ్మవద్దని సూచించారు. ఆన్‌లైన్ షాపింగ్‌లో భారీ డిస్కౌంట్లు, అతి




తక్కువ ధరల పేరుతో వచ్చే నకిలీ వెబ్‌సైట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, కొనుగోలు చేసే ముందు వెబ్‌సైట్ , విక్రేత వివరాలను ధృవీకరించుకోవాలని తెలిపారు. కార్డు లాంటి వివరాలు, జ఼ఎ, ా×చీ, పాస్‌వర్డ్‌లు ఎవరితోనూ పంచుకోరాదని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకూడదని స్పష్టం చేశారు. అత్యవసరంగా డబ్బును పంపాలని ఒత్తిడి చేసే వ్యక్తులను నమ్మవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 కు కాల్ చేసి, .అఅలో ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించే సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) రాయల ప్రభాకర్ రావు, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ మరియు కమీషనరేట్ ాూా లు పాల్గొన్నారు.

## అనూహ్యంగా బి ఆర్ ఎస్ మక్తా మహబూబ్ పేట్ డివిజన్ అభ్యర్థి గా కాసాని శ్రీధర్ ముదిరాజ్..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..



మక్తా మహబూబ్‌పేట్ 241 డివిజన్‌లో కార్పొరేటర్ అభ్యర్థిత్వం నేపథ్యంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు కాసాని శ్రీధర్ ముదిరాజ్ పేరు స్థానికంగా చర్చలో ఉంది. ముదిరాజ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు యువతతో విస్తృత పరిచయాలు, స్థానిక ప్రజలతో మంచి సుహృద్భావ సంబంధాలు ఉన్నాయని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.కాసాని శ్రీధర్ ముదిరాజ్ పెదనాన్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గతంలో ఎంపీగా పోటీ చేసిన రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు. ఈ రాజకీయ నేపథ్యం కూడా శ్రీధర్ ముదిరాజ్‌కు స్థానికంగా పరిచయాలను పెంచుకో వడంలో దోహదపడిందని అనుచరులు పేర్కొంటున్నారు.దీర్ఘకాలిక రాజకీయ అనుభవం,యువతతో అనుబంధం, స్థానిక పరిచయాలతో అనూహ్యంగా 241 డివిజన్‌లో కాసాని శ్రీధర్ ముదిరాజ్ రాజకీయంగా కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నారు. దీంతో ఈ డివిజన్ కార్పొరేటర్ ఎన్నికలు రసందాయకం లో పడ్డాయి.

# బీబీపేట పిఎసిఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

### రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి నియోజకవర్గంలోని బీబీపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్)నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.నూతన పిఎసిఎస్ చైర్మన్‌గా సుతారి రమేష్ ప్రమాణ స్వీకారం చేయగా, నూతన పాలకవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మన్ సుతారి రమేష్‌తో పాటు పాలకవర్గ సభ్యులను షబ్బీర్ అలీ అభినందించారు.

**రైతులకు అండగా పిఎసిఎస్ లు పనిచేయాలి**

ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడితేనే గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. రైతులకు పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా పిఎసిఎస్ లు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సహకార సంఘాలు కేవలం రుణాల పంపిణీకే పరిమితం కాకుండా రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలు అందించే సేవా కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.బీబీపేట ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. బీబీపేటలో వెటర్నరీ హాస్పిటల్ మంజూరు చేసినట్లు వెల్లడించారు.అలాగే బి టి ఎస్ నుంచి బీబీపేట వరకు రూ.19 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి మంజూరు అయ్యాయని తెలిపారు. బీబీపేటలో రోడ్డు డివైడర్లు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, వ్యవసాయం తదితర రంగాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.బీబీపేట పిఎసిఎస్ నూతన చైర్మన్ సుతారి రమేష్ను ప్రత్యేకంగా అభినందించిన షబ్బీర్ అలీ, రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఎలాంటి రాజకీయ భేదాలకు తావులేకుండా ప్రతి రైతుకు సమానంగా సేవలందిస్తూ పిఎసిఎస్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సామగ్రి సకాలంలో అందేలా చైర్మన్, పాలకవర్గ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రైతులు చిన్నచిన్న అవసరాల కోసం అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా గ్రామస్థాయిలోనే సహకార సంఘాల ద్వారా అవసరమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డి సి సి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, మాజీ డి సి సి బి/మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, దోమకొండ సర్పంచ్ ఐరేని నరసయ్య, ఆశపోయిన శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, భీంరెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, తిరుమల గౌడ్, ఐరేని సందీప్, అంతంపల్లి సుధాకర్ రెడ్డి, అబ్బరబోయిన స్వామి, రామస్వామి గౌడ్, భూమని బాలరాజ్, బల్యాల సుదర్శన్, లింగారెడ్డి, నౌసి లాల్ నాయక్, అంకం కృష్ణారావు, శ్రీకాంత్, రాకేష్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినీత్, మధు, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి తదితరులు పాల్గొన్నారు.వివిధ సహకార సంఘాల చైర్మన్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.







# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి..

### ఏఐటీయూసీ బలపరిచిన ఆర్టీసీ కూటమి సభ్యులను గెలిపించండి..

### టి. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు. కే చందుయాదవ్ సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

ఆర్టీసీ కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం ఆర్టీసీని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో ఏఐటీయూసీ బలపరిచిన ఆర్టీసీ కూటమి సభ్యులకు కార్మికులు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.ప్రజా రవాణా వ్యవస్థను కాపాడుతూ ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులకు సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కార్మికులకు న్యాయమైన వేతనాలు, పెండింగ్ బకాయిల చెల్లింపు, పీఆర్సీ అమలు, పదోన్నతులు, ఉద్యోగ భద్రత, సిబ్బంది కొరతను నివారించడం, పని భారాన్ని తగ్గించడం వంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి..ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు మెరుగైన వైద్య భద్రత కల్పించేందుకు ప్రతి కార్మికుడికి రూ.50 లక్షల హాస్పిటల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలని టి. రామకృష్ణ కోరారు.అలాగే ఆర్టీసీ కార్మికుల పిల్లల ఉన్నత విద్యకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరించే విధంగా ప్రత్యేక విద్యా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రతి ఆర్టీసీ కార్మికుడికి సొంత ఇంటి సౌకర్యం కల్పించే విధంగా గృహ పథకాన్ని అమలు చేయాలని కోరారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా సంస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు కార్మికుల ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమం, ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు.కార్మికుల సమస్యలను యాజమాన్యం, ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించడంతో పాటు



అవసరమైనప్పుడు సంఘటిత పోరాటాలను నిర్వహించే విధంగా కార్మిక సంఘాలు బలంగా ఉండాలని ఆయన అన్నారు. ఆర్టీసీ కార్మికుల హక్కులు ఉద్యోగ భద్రత కుటుంబ సంక్షేమం పిల్లల భవిష్యత్తు సొంత ఇల్లు మెరుగైన వైద్యం కోసం కార్మికులందరూ ఐక్యంగా నిలవాలని, ఏఐటీయూసీ బలపరిచిన ఆర్టీసీ కూటమి సభ్యులకు మద్దతు ఇవ్వాలని టి. రామకృష్ణ విజ్ఞప్తి చేశాను ఈ కార్యక్రమంలో సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి కే చందు యాదవ్ ఏఐటియుసి మండల కార్యదర్శి తుపాకుల రాములు డి హెచ్ పి ఎస్ మండల కార్యదర్శి ఎస్ కొండలయ్య పాల్గొన్నారు.

# మియాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులతో సమీక్ష.

### పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..

మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి జీఎం కృష్ణ , శేరిలింగంపల్లి నియోజకవర్గ డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలు, పెండింగ్ లో ఉన్న మంచినీటి పైప్ లైన్ పనులపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. అవసరమైన ప్రాంతాలలో బూస్టర్లను ఏర్పాటు చేయాలని, అసంపూర్తిగా ఉన్న యూజీడీ పనులు,చేపట్టవలసిన పనులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో మంచినీటి సరఫరాలో అంతరాయం, తక్కువ ప్రెజర్ తో నీరు రావడం వంటి సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రాజీవ్ గృహకల్ప, పాపిరెడ్డి కాలనీ, గోపి నగర్, నెహ్రూనగర్,



తారానగర్, పలు ప్రాంతాల్లో యూజీడీ మరియు మంచినీటి కొత్త లైన్ వేయాలని, పెండింగ్ మ్యాన్ హోల్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా, డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు పురం విష్ణువర్ధన్ రెడ్డి, తదితర ముఖ్య నాయకులు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో ఘనంగా సేవా సంకల్ప్ అభియాన్

## వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి యాత్ర ర్యాలీ..







### 25 ఏళ్ల ప్రజాసేవలో నవభారతాన్ని నిర్మిస్తున్న ప్రధాని మోదీ: ఎంపీ డా. కె. లక్ష్మణ్

శేరిలింగంపల్లి నీలగిరివార్త ..

2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్ గా తీర్చిదిద్ది, ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలపాలన్న మోదీ దృఢ సంకల్పంతో ప్రతి ఒక్క పౌరుడు ఈ మహా యజ్ఞంలో భాగస్వామ్యం కావాలనిపిలుపనిచ్చిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్శేరిలింగంపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చందానగర్‌లోని క్రిస్టల్ గార్డెన్స్‌లో వికసిత్ భారత్ సంకల్ప సభ మరియు సేవా జ్యోతి యాత్ర' ర్యాలీ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి , శేరిలింగంపల్లి ఇన్‌చార్జ్ రవికుమార్ యాదవ్, జిల్లా ఇన్‌చార్జ్ ఆలె భాస్కర్ హాజరైయ్యారు, సభ అనంతరం క్రిస్టల్ గార్డెన్స్ నుండి చందానగర్ స్వాగత్ హోటల్ వద్ద గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులతో కలిసి 'సేవా జ్యోతి యాత్ర' ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళు లర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి, 2014 తర్వాత దేశ ప్రధానమంత్రిగా నేటి వరకు సుమారు 25 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. 2014కి ముందు దేశ పరిస్థితి ఏమిటి, నేడు మోదీ పాలనలో భారత్ ఏ స్థాయికి చేరిందో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి. ఇన్ఫ్రాస్ట్రక్చర్, తయారీ రంగం, డిజిటల్ విప్లవం, మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్యం వంటి అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి అని కొనియాడారు.బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ మోదీ పాలనలో సంక్షేమం దేశంలోని చిట్టచివరి వ్యక్తికి చేరింది జన్ ధన్ ఖాతాల ద్వారా పేదలకు బ్యాంకింగ్ వ్యవస్థ చేరువైందని, ఉజ్వల యోజన ద్వారా కోట్లాది మంది తల్లులకు పొగలేని స్వచ్ఛమైన వంట గ్యాస్ కనెక్షన్లు అందాయని, జల్ జీవన్ మిషన్ ద్వారా మారుమూల పల్లెల్లో సైతం ఇంటింటికీ స్వచ్ఛమైన నల్లా తాగునీరు అందుతోందని, పీఎం ఆవాస్ యోజనతో పేదల సొంతింటి కల సాకారమవుతుండగా, ఆయుష్మాన్ భారత్ పేదలకు కొండంత ఆరోగ్య భరోసానిచ్చిందన్నారు, ఈ సంక్షేమ పథకాల వల్లే స్వతంత్ర భారత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు అని వివరించారు, మోదీ పాలన స్వార్థం కోసం కాదు-సమాజం కోసం, పదవి కోసం కాదు-ప్రజల కోసం, వ్యక్తిగత ప్రయోజనం కోసం కాదు-దేశ ప్రయోజనం కోసం సాగుతోందని తెలియజేస్తూ 2047 నాటికి భారతదేశాన్ని 'వికసిత్ భారత్'గా తీర్చిదిద్ది, ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలపాలన్నది ప్రధానమంత్రి దృఢ సంకల్పం. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్క కార్యకర్త, పౌరుడు ఈ మహా యజ్ఞంలో భాగస్వామ్యం కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్ బాల్దా అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్,ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు హనుమంత్ నాయక్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, మహిళా మోర్చా కార్యదర్శి పద్మ, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, పదాధికారులు , వివిధ మోర్చాల నాయకులు, పదాధికారులు, అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ స్థాయి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి-44 వెంట ఆహార సంస్థల్లో టీజీ సేఫ్ ప్రత్యేక తనిఖీలు

## ఆరు రెస్టారెంట్ల ఆహార లైసెన్సులు సస్పెన్షన్ ఇతర సంస్థలకు నోటీసులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవడంలో భాగంగా తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టీజీ సేఫ్) ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రహదారి-44 వెంట ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.టీజీ సేఫ్‌కు చెందిన 10 ఎన్ఫోర్స్మెంట్ బృందాలు మెదక్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో మొత్తం 20 ఆహార సంస్థలను తనిఖీ చేశాయి. కామారెడ్డి జిల్లాలో జాతీయ రహదారి-44 వెంట 8 రెస్టారెంట్లను తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా జైకా మల్టీ క్యూజిన్ ఫ్యామిలీ రెస్టారెంట్ (బస్వాపూర్), ది మాల్గుడి రెస్టారెంట్ (అంతంపల్లి, భిక్నూర్), వసుధ ఫ్యామిలీ రెస్టారెంట్ (భిక్నూర్), న్యూ ఉడిపి కృష్ణ భవన్ (అడ్లూర్), లుఫ్యాన్స్ ఫ్యామిలీ రెస్టారెంట్ (అడ్లూర్ ఎల్లారెడ్డి), తాజ్ ఫ్యామిలీ దాబా (సదాశివనగర్) లో పరిశుభ్రత లోపాలు, ఆహార పదార్థాల సక్రమ నిల్వ లేకపోవడం, కీటకాల ఉనికి, గడువు ముగిసిన ఆహార పదార్థాలు, వంటగది అపరిశుభ్రత తదితర తీవ్రమైన ఉల్లంఘనలు గుర్తించారు. దీంతో ఆయా సంస్థల ఆహార లైసెన్సులను సస్పెండ్ చేసి, వ్యాపార కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు.శ్రీ ఆధ్య గ్రాండ్ మల్టీ క్యూజిన్ రెస్టారెంట్ (జంగంపల్లి) కు షోకాజ్ నోటీసు జారీ చేసి జరిమానా విధింపునకు చర్యలు చేపట్టగా, ఆర్.ఎస్. గ్రాండ్ రెస్టారెంట్ (నర్సన్నపల్లె) కు లోపాలను సరిదిద్దుకోవాలని ఇంప్రూవ్మెంట్ నోటీసు జారీ చేశారు. పునః తనిఖీ అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నారు.మూడు జిల్లాల్లో నిర్వహించిన తనిఖీల్లో కల్తీ అనుమానంతో 21 ఆహార నమూనాలను సేకరించారు. మొత్తం 9 సంస్థల లైసెన్సులు సస్పెండ్



చేయగా, 6 సంస్థలకు షోకాజ్ నోటీసులు, 5 సంస్థలకు ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీ చేశారు. ఇందులో కామారెడ్డి జిల్లాలో 6సంస్థల లైసెన్సులు సస్పెండ్ అయ్యాయి.ఆహార వ్యాపార సంస్థలు తప్పనిసరిగా ఆహార భద్రతా ప్రమాణాలను పాటిస్తూ పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి విక్రయించాలని టీజీ సేఫ్ అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అభివృద్ధి పనులకు మంత్రి వివేక్ శంకుస్థాపన..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం మంత్రి వివేక్ శంకుస్థాపన చేశారు. పట్టణంలోని సాయిబాబా మందిరం వద్ద పద్నాలుగు కోట్ల డెబ్బై లక్షల పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులకు సంబంధించిన శిలాఫలకాన్ని మంత్రి వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ ఇరువై నాలుగు వార్డులలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేయనున్నట్లు తెలిపారు. మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మద్నూర్‌లో వరుస ఇళ్ల చోరీ కేసుల ఛేదన






## సాంకేతిక ఆధారాలతో నిందితుల గుర్తింపు - ఇద్దరి అరెస్ట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ వివరాలను వెల్లడిస్తూ, కామారెడ్డి జిల్లా మద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే రాత్రి జరిగిన వరుస ఇళ్ల చోరీ కేసులను పోలీసులు ఛేదించి, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి చోరీకి గురైన బంగారం, వెండి సహా నగదు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.తే.దీ. 04.09.2026 రాత్రి మద్నూర్ గ్రామంలో ఒక ఇంటిలో, మేనూర్ గ్రామంలోని మూడు ఇళ్లలో దుండగులు చొరబడి బంగారం, వెండి, నగదును అపహరించారు. ఈ ఘటనలపై మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి పర్యవేక్షణలో బిచ్కుంద సీఐ రవికుమార్, మద్నూర్ ఎస్ఐ మోహన్ రెడ్డి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు.దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలను విశ్లేషించి చోరీలకు పాల్పడిన వారిని మహారాష్ట్రలోని బస్మత్ ప్రాంతానికి చెందిన గుండెవర్ కరణ్, శైలేష్ బాలు పవర్ ఏ బాబా, రాహుల్ ఎల్లప్పగా గుర్తించారు. ఈ క్రమంలో మరోసారి చోరీ చేసేందుకు మద్నూర్ వైపు వస్తున్న గుండెవర్ కరణ్, శివ ఎల్లప్పలను తేదీ. 07.10.2026న మద్నూర్ శివారులోని మిర్జాపూర్ హనుమాన్ ఆలయం వద్ద పోలీసులు చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1,100 నగదు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ చేసిన నిందితులను విచారించగా, గతంలో చోరీ చేసిన బంగారం, వెండిని మహారాష్ట్రకు చెందిన మంగేష్, నౌషాద్, రైస్ అనే వ్యక్తులకు విక్రయించినట్లు వెల్లడించారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఆయా వ్యక్తుల వద్ద నుంచి చోరీకి గురైన బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

**స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు:**

1. 10 తులాల బంగారు ఆభరణాలు
2. 50 తులాల వెండి ఆభరణాలు
3. రూ.1,100 నగదు
4. ఒక మొబైల్ ఫోన్

ఈ కేసుల దర్యాప్తులో ఇప్పటివరకు పై చోరీ సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసులను ఛేదించడంలో మద్నూర్ ఎస్ఐ మోహన్ రెడ్డి తో పాటు మద్నూర్ కానిస్టేబుళ్లు విఠల్, విష్ణు, సీసీఎస్ కానిస్టేబుళ్లు గణపతి, రాజేందర్, శ్రీనివాస్, లక్ష్మీకాంత్, రవి చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించారు. సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి, చోరీకి గురైన సొత్తును స్వాధీనం చేసుకోవడంలో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# అభినందనీయం, ఆదర్శప్రాయం - జీఎం ఎన్.రాధాకృష్ణ..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

: సింగరేణి సంస్థ ఆస్తులను పరిరక్షించడంలో ఎస్ అండ్ పీసీ సెక్యూరిటీ విభాగం, మొబైల్ ట్రాన్స్ పోర్ట్ ఫోర్స్ సిబ్బంది చూపుతున్న చొరవ, చాకచక్యంగా వ్యవహరిస్తున్న తీరు అభినందనీయం, ఆదర్శప్రాయం అని జిఎం ఎన్. రాధాకృష్ణ అన్నారు. సింగరేణి సంస్థకు చెందిన ఖరీదైన కరెంట్ మోటార్లను అక్రమంగా తరలిస్తున్న సమయంలో అప్రమత్తమైన ఉద్యోగులు చాకచక్యంగా వ్యవహరించి సోలార్ ప్లాంట్ కేంద్రంగా సామాగ్రిని, వాహనాన్ని, వ్యక్తులను పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఏరియాలోని సెక్యూరిటీ ఆఫీసులో భద్రపరిచారని అన్నారు. సకాలంలో స్పందించి సింగరేణి సొత్తును కాపాడిన సెక్యూరిటీ సిబ్బందిని జీఎం ఎన్.రాధాకృష్ణ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. సిబ్బంది నిబద్ధతను మెచ్చుకుంటూ శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ మనం పనిచేస్తున్న సింగరేణి సంస్థ మన ఆస్తి అంటూ సంస్థ సొత్తును కాపాడుకోవాల్సిన ప్రాథమిక బాధ్యత ప్రతి ఒక్క ఉద్యోగిపై ఉందన్నారు. సెక్యూరిటీ విభాగం అహర్నిశలు కష్టపడి సంస్థ ఆస్తులను కాపాడుకోవడం శుభపరిణామం అంటూ ఇదే రీతిలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి చోరీలను అరికట్టడం ద్వారా సంస్థ నష్టాల బారిన పడకుండా ఉంటుందని అన్నారు. సంస్థ పురోగతి సాధిస్తేనే కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుంది. భవిష్యత్తులో కూడా సెక్యూరిటీ విభాగం ఇలాగే అప్రమత్తంగా ఉంటూ సంస్థ భద్రతకు కట్టుబడి ఉండాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జిఎం జి.ఎల్. ప్రసాద్, డిజిఎం పర్సనల్ సిహెచ్. అశోక్, ఏరియా సెక్యూరిటీ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా శ్రీనిధి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ క్రైమ్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి ని కలిసి సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించే పోస్టర్లను విడుదల చేశారు.అనంతరం కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఇతరుల పేరుతో నకిలీగా పరిచయం చేసుకుని చేసే మోసాలు, రుణాల పేరుతో జరిగే మోసాలపై వివరించారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ నేరాల సహాయ నంబర్‌కు ఫోన్ చేయాలని, ఞఞఞ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. అపరిచిత ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఆన్‌లైన్ ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ వంటి సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని పోలీసులు సూచించారు.





# ఓబీసీ కాలమ్ చేర్చే వరకు కేంద్రంపై పోరాటం కొనసాగిస్తాం

## ఓబీసీ కాలమ్ పై మాట్లాడని రాజకీయ పార్టీ నేతలు బీసి ద్రోహులు

## నీల నాగరాజు, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రం లో జరిగిన సమావేశంలో నీల నాగరాజు మాట్లాడుతూ జాతి జన గణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలని ప్రధాన డిమాండ్ తో గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా బీసీలు రోడ్లెక్కి ఉద్యమిస్తుంటే కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు.ఓబిసి కులాల లెక్కలు తీయాలంటే కేంద్ర ప్రభుత్వం గజగజ వనికి పోతుందని బీసీల లెక్కలు తేలితే తమకు భవిష్యత్తులో రాజకీయంగా నష్టం జరుగుతుందనే కుట్రతోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రస్తుతం జరిగే జనగణనలో ఓబీసీ కాలం చేర్చడం లేదని ఆయన ఆరోపించారు. ఓబీసీ కాలం చేర్చాలని ప్రధాన డిమాండ్ తో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టామని అందులో భాగంగానే జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు, గెజిట్ నోటిఫికేషన్ల చించివేత,రౌండ్ టేబుల్ సమావేశాలు,ధర్మ పోరాట దీక్షలు చేపట్టడం జరిగిందని అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ కనీసం స్పందించకపోవడం చూస్తే బీసీలు అంటే నరేంద్ర మోడీకి గిట్టదని తెలిపోయిందన్నారు.



ఇంత పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమం జరుగుతుంటే దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు వాటికి నేతృత్వం వహించే అధ్యక్షులు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి డిమాండ్ చేయాల్సిన వారు కనీసం మీడియా సమావేశం ఏర్పాటు చేసి కానీ,లేదా ఉద్యమ కార్యాచరణ గాని చేపట్టడం లేదన్నారు,బీసీ కులగనన చేయకుండా బిజెపి బీసీ వ్యతిరేక పార్టీగా మిగిలిపోతే, బీసీ కులగన చేయాలని డిమాండ్ చేయని పార్టీలు కూడా బీసీ ద్రోహుల పార్టీలుగా చరిత్రలో మిగిలిపోతాయని ఆయన హెచ్చరించారు. దేశంలోని 60 శాతం ఉన్న ఓబీసీలను జెండాలు మోపించుకుంటూ జిందాబాద్ లు కొట్టించుకొని ఓట్లు వేయించుకుంటున్న రాజకీయ పార్టీలు తమ విధానపరమైన వైఖరిని ఈనెల 8లోగా స్పష్టంగా వెల్లడించాలని లేని పక్షంలో 8వ తేదీన ఢిల్లీలో జరిగే సమావేశంలో ఓబీసీల కాలం ఉద్యమానికి మద్దతు తెలపని రాజకీయ పార్టీలను బహిరంగంగా ప్రకటించి వాటిని రాజకీయంగా భూస్థాపితం చేయడానికి తమ ఉద్యమ కార్యాచరణ ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజేందర్, సంతోష్,ప్రవీణ్ ,నర్సిం లు, ప్రశాంత్,వినీత్,నితిన్ ,శ్రీకాంత్,మహేందర్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నా వైఫ్ మిస్సింగ్ టీజర్ రిలీజ్




ఎప్పటికప్పుడు ఎగ్జైటింగ్ కంటెంట్ తో సబ్ స్క్రైబర్స్ ను ఎంగేజ్ చేస్తోన్న ఆహా ఓటీటీ ఇప్పుడు మరో ఎగ్జైటింగ్ సిరీస్ ను మన ముందుకు తీసుకొస్తోంది. వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రధాన పాత్రల్లో ఆహా ఒరిజినల్ నా వైఫ్ మిస్సింగ్ ఈ నెల 22వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సిరీస్ తెలుగుతో పాటు తమిళంలోనూ సబ్ స్క్రైబర్స్ కు అందుబాటులో ఉండనుంది. నా వైఫ్ మిస్సింగ్ సిరీస్ ను లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్ పై శివ కంఠంనేని నిర్మించారు. స్వాతిప్రకాష్ మంత్రిప్రగడ దర్శకత్వం వహించారు. ఈ రోజు నా వైఫ్ మిస్సింగ్ టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఎలా ఉందో చూస్తే -- పెద్దలు కుదిర్చిన సంబంధంతో వైవాహిక జీవితంలోకి అడుగుపెడతారు వరుణ్, శ్వేతా. వారి దాంపత్య జీవితం సంతోషంగా సాగుతూ ఉంటుంది. కానీ టీజర్ లో పెళ్లిచూపుల సమయంలోనే తను వర్జిన్ కాదు అని హీరోయిన్ చెప్పడంతో హీరో షాక్ కు గురైనట్లు చూపించారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్ లో తన వైఫ్ మిస్ అయినట్లు వరుణ్ కంప్లైంట్ ఇవ్వడం క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. పెళ్లి చూపుల సమయంలో శ్వేత చెప్పింది నిజమేనా, ఆమె మిస్సింగ్ కు కారణాలు ఏంటి, వరుణ్ పోలీసుల సహాయంతో తన భార్య ఎక్కడుందో తెలుసుకోగలిగాడా అనే ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ తో టీజర్ ఆకట్టుకుంటోంది. కొత్త బంగారు లోకం సినిమాతో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ జంట.. ఇప్పుడు మరోసారి వెండితెరపై కలిసి కనిపించేందుకు సిద్ధమవుతోంది. కొత్త బంగారు లోకంలో వీరిద్దరి కెమిస్ట్రీ అప్పట్లో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా యువతకు ఈ జోడీ బాగా కనెక్ట్ కావడంతో, వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్‌లకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. చాలా కాలం తర్వాత ఈ ఇద్దరూ మరోసారి ఒకే సినిమాలో కనిపించనుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

## బేబీ బంప్‌తో సమంత స్టన్నింగ్ లుక్.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలు



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాలో మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. తాజాగా ఆమె పంచుకున్న గ్లామరస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రత్యేకమైన ఫ్యాషన్ లుక్‌లో సమంత ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా బ్లాక్ కేప్-స్టైల్ టాప్, మెరిసే సీక్విన్ స్కర్ట్‌లో ఆమె కనిపించిన తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. సమంత తాజా ఫోటోషూట్‌లో బ్లాక్ సాటిన్ హై-నెక్ టాప్ ధరించారు. దానికి ఫ్లోర్ లెంగ్త్ కేప్ స్లీవ్స్ జోడించడంతో ఆమె లుక్‌కు మరింత రాయల్ టచ్ వచ్చింది. డార్క్ బ్రాంజ్, బ్లాక్ సీక్విన్ డిజైన్‌తో ఉన్న హై-వెయిస్ట్ స్కర్ట్ ఈ మొత్తం లుక్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సింపుల్‌గా ఉన్నప్పటికీ ఎంతో స్టైలిష్‌గా కనిపించేలా ఈ లుక్‌ను రూపొందించారు. సమంతకు సంబంధించిన స్టైలింగ్, ఆభరణాలు, హెయిర్‌స్టైల్, మేకప్ మొత్తం కలిసి ఫోటోషూట్‌కు మరింత గ్లామర్‌ను తీసుకొచ్చాయి. తాజా ఫొటోల్లో సమంత తనదైన కాన్ఫిడెంట్ స్టైల్‌తో కనిపించారు. ఆమె ఫొటోలు సోషల్ మీడియాలోకి వచ్చిన వెంటనే అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. సమంత కొత్త లుక్ చాలా అందంగా ఉందంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం సమంతకు సంబంధించిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఆమె ఫ్యాషన్ సెన్స్, స్టైలిష్ లుక్‌పై అభిమానులు ప్రత్యేకంగా కామెంట్లు చేస్తున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. నటిగా మాత్రమే కాకుండా నిర్మాణ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆమె నిర్మాణంలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రంపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అదే సమయంలో 'సెలబ్రిటీ మాస్టర్ చెఫ్ తమిళం' కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరిస్తూ.. మరోవైపు 'రక్త బ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్‌లోనూ భాగమవుతున్నారు. దీంతో వ్యక్తిగత విషయాలతో పాటు వరుస ప్రాజెక్టులతోనూ సమంత ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తున్నారు. మొత్తానికి తాజా ఫోటోషూట్‌తో సమంత మరోసారి సోషల్ మీడియాలో తన గ్లామర్‌తో సందడి చేస్తున్నారు. ఆమె కొత్త లుక్‌కు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం అభిమానుల మధ్య విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

## సినిమా ప్రమోషన్స్.. శివరాజ్ కుమార్‌కి తృటిలో తప్పిన ప్రమాదం



కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్ కుమార్‌కు తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. కర్ణాటకలోని చిత్రదుర్గంలో ఆయన నటించిన కొత్త చిత్రం 'బెయిల్' ప్రమోషన్స్‌లో భాగంగా బసవేశ్వర థియేటర్‌కు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగింది.థియేటర్‌లోకి ప్రవేశిస్తున్న సమయంలో అభిమానులు కాల్చిన టపాకాయ ఒకటి ఆయనకు అత్యంత సమీపంలో పేలడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత ప్రమత్తమై ఆయనను రక్షించారు. కొద్దిసేపు ఆందోళనకర వాతావరణం నెలకొన్నప్పటికీ, ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఆయన తేరుకుని ప్రశాంతంగా అభిమానులను పలకరించారు, డిపడ్డారు. గతేడాది క్యాన్సర్ చికిత్స నుంచి కోలుకుని తిరిగి షూటింగ్స్‌లో పాల్గొంటున్న శివరాజ్ కుమార్, ప్రస్తుతం 'బెయిల్' చిత్రంతో పాటు తమిళంలో 'జైలర్ 2' వంటి పలు క్రేజీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు.

## అక్టోబర్ 23న రాధిక 'డెలివరీ బాయ్' రిలీజ్

రాధిక శరత్ కుమార్, లియో శివకుమార్, బ్రిగిడా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ చిత్రం 'డెలివరీ బాయ్' విడుదల తేదీ ఖరారైంది. నాని దర్శకత్వం వహిస్తున్న ఈ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను ఈ ఏడాది అక్టోబర్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు చిత్ర బృందం బుధవారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ 'సరిగమ తమిళ్' తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారా విడుదల తేదీ పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథాంశం గురించి దర్శకుడు నాని గతంలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "తల్లిని కాపాడుకోవడం కోసం ఓ డెలివరీ బాయ్ చేసే ప్రయత్నమే ఈ సినిమా కథ. దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన హీరో, తన తల్లిని రక్షించుకోవడానికి ఎలాంటి పోరాటం చేశాడనేది ఉత్కంఠభరితంగా ఉంటుంది. సినిమా ప్రారంభం నుంచి చివరి వరకు ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేస్తుంది" అని ఆయన వివరించారు. గతేడాది డిసెంబర్‌లోనే ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. చెన్నై, కోయంబత్తూర్‌లలో కేవలం 42 రోజుల వ్యవధిలోనే మొత్తం చిత్రీకరణను ముగించడం విశేషం. షూటింగ్ పూర్తయిన వెంటనే డబ్బింగ్ సహా పోస్ట్-ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేశారు. ఈ చిత్రంలో దుష్యంత్, కాళీ వెంకట్, బోస్ వెంకట్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అశాని క్రియేషన్స్ పతాకంపై అముత లియోనీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుందరమూర్తి సంగీతం అందిస్తుండగా, ప్రసన్న కుమార్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## 50 కోట్ల క్లబ్బులో 'మందాడి'

తమిళంలో హాస్య నటుడిగా కెరీర్ ప్రారంభించి, తర్వాత కథానాయకుడిగా మారిన నటుడు సూరి. తెలుగులో యూట్యూబ్ ఫిలిమ్స్ నుంచి కెరీర్ స్టార్ట్ చేసి, తర్వాత సినిమాల్లో హీరోగా స్నేహితుడి పాత్రలు చేసి, ఆ తర్వాత హీరోగా మారిన నటుడు సుహాస్. వీళ్ళిద్దరూ కలిసి నటించిన సినిమా 'మందాడి'. మందాడి'లో సూరి హీరోగా, సుహాస్ విలన్‌గా నటించారు. ఈ చిత్రాన్ని ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ పతాకంపై ఎల్రెడ్ కుమార్ నిర్మించారు. మతిమారన్ పుగళేంది దర్శకుడు. సూరి సరసన మహిమా నంబియార్ కథానాయికగా నటించగా... సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ ఇతర కీలక పాత్రలు పోషించారు. కలెక్షన్స్ పరంగా ఈ సినిమా సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. బాక్స్ ఆఫీస్ బరిలో 'మందాడి' సినిమా 150 కోట్ల రూపాయలు కలెక్ట్ చేసింది. ఏపీ, తెలంగాణలో ఈ చిత్రాన్ని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ సెప్టెంబర్ 10న విడుదల చేసింది. తెలుగులో మంచి స్పందన అందుకుంది. తమిళనాడు బాక్స్ ఆఫీస్ లెక్కలు చూస్తే... కొత్త రికార్డులను క్రియేట్ చేసింది. తమిళ, తెలుగు రాష్ట్రాలతో పాటు విడుదల చేసిన అన్ని ఏరియాలలో 'మండాడి'కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటి వరకు తమిళనాడులో వంద కోట్లకు పైగా గ్రాస్ కలెక్ట్ చేసింది. ప్రపంచ వ్యాప్తంగా రూ. 150 కోట్లకు పైగా గ్రాస్ కలెక్ట్ చేసింది. అటు సూరి, ఇటు సుహాస్... ఇద్దరి కెరీర్‌లలో 'మందాడి' బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. 'మందాడి'లోని బోట్ సీక్వెన్స్, రేసింగ్ సన్నివేశాలకు థియేటర్లలో విజిల్స్ పడ్డాయి. ఈ చిత్రానికి కథిర్ విజువల్స్, జీవీ ప్రకాష్ సంగీతం, పీటర్ హెయిన్ - దిలీప్ సుబ్బరాయన్ - మహేష్ మాథ్యూ యాక్షన్ సీక్వెన్స్ హైలెట్‌గా నిలిచాయి. సూపర్ స్టార్ రజనీకాంత్, కమల్ హాసన్ సహా పలువురు తమిళ సెలబ్రిటీలు ఈ సినిమాపై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ చిత్రానికి మణికందన్ సహ నిర్మాత.




## సక్సెస్ మాత్రం అందుకోలేకపోతున్నారు



పాయల్ రాజ్‌పుత్‌కు ఆఫర్లు తగ్గాయా? ఒకే ఒక్క సినిమాతో స్టార్‌గా మారి.. ఇప్పుడు మళ్లీ గట్టిగా ప్రయత్నిస్తున్న ఈ హీరోయిన్ తెలుగు సినీ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేని పేరు పాయల్ రాజ్‌పుత్. అందం, గ్లామర్‌తో పాటు నటనతోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ.. కెరీర్ ప్రారంభంలోనే భారీ సక్సెస్‌ను అందుకుంది. అయితే ఆ తర్వాత అదే స్థాయిలో వరుస విజయాలను అందుకోలేకపోయింది. దీంతో ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా కనిపించిన పాయల్.. ఇప్పుడు ఆచితూచి సినిమాలు ఎంపిక చేసుకుంటోంది. పాయల్ రాజ్‌పుత్ కెరీర్‌ను 'ఆర్ 100'కు ముందు.. ఆ తర్వాత అని చెప్పుకోవచ్చు. 2018లో అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సంచలన విజయాన్ని అందుకోవడంతో పాయల్ ఒక్కసారిగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఆమె పోషించిన ఇందు పాత్ర ప్రేక్షకులపై బలమైన ముద్ర వేసింది. ముఖ్యంగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో పాయల్ చూపించిన నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. పాయల్ కూడా పలుమార్లు 'ఆర్ 100' తన జీవితాన్ని మార్చేసిన సినిమా అని చెప్పుకొచ్చింది. 'ఆర్100' తర్వాత పాయల్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. అయితే ఆ తర్వాత వచ్చిన సినిమాలు మాత్రం ఆమెకు ఆశించిన స్థాయిలో విజయాలను అందించలేకపోయాయి. 'సీత', 'ఆర్ డీ ఎక్స్ లవ్', 'వెంకీ మామ', 'డిస్కో రాజా', 'అనగనగా ఓ అతిథి', 'తీస్ మార్ ఖాన్', 'జిన్నా', 'మయా పేటిక', 'రక్షణ' వంటి చిత్రాల్లో నటించినప్పటికీ.. 'ఆర్ ఎక్స్ 100' స్థాయి ఇంపాక్ట్ మాత్రం మరోసారి రాలేదు. ఆర్ 100 తర్వాత పాయల్‌కు మరోసారి బలమైన గుర్తింపు తీసుకొచ్చిన సినిమా 'మంగళవారం'. అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో శైలుగా ఆమె చాలా విభిన్నమైన పాత్రను పోషించింది. ఈ పాత్ర కోసం మానసికంగా, భావోద్వేగంగా చాలా కష్టపడాల్సి వచ్చిందని పాయల్ స్వయంగా చెప్పింది. 'మంగళవారం' తన కెరీర్‌లో మరో ముఖ్యమైన చిత్రంగా నిలిచింది. ఈ సినిమా ద్వారా తాను కేవలం గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం కాదని పాయల్ నిరూపించుకునే ప్రయత్నం చేసింది. కానీ స్టార్ హీరోయిన్ స్థాయిలో వరుసగా భారీ కమర్షియల్ సినిమాలు, పెద్ద హీరోల సరసన అవకాశాలు రావడం మాత్రం తగ్గింది. దీనిపై గతంలో పాయల్ కూడా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. 'ఆర్100'లో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర చేయడం వల్ల ప్రేక్షకులు, దర్శకులు తనను అదే తరహా పాత్రల్లో ఊహించి ఉండొచ్చని ఆమె అభిప్రాయపడింది. తాను అన్ని రకాల పాత్రలు చేయాలనుకుంటున్నానని, ఇంకా తనకు చాలా దూరం వెళ్లాల్సి ఉందని చెప్పింది. రీసెంట్ గా లీడర్ అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది.

## ఫౌజీ' కంటే ముందు స్పిరిట్..

ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్, రెబల్ స్టార్ ప్రభాస్ చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. వాటిలో 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. అయితే... ఆ సినిమాల విడుదల విషయంలో కాస్త కన్‌ఫ్యూజన్ నెలకొంది. దానికి ప్రభాస్ తెర దించినట్టు తెలిసింది. థియేటర్లలోకి 'ఫౌజీ' కంటే ముందు 'స్పిరిట్'ను తీసుకు రావాలని ప్లాన్ చేశారట. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న సినిమా 'ఫౌజీ'. తొలుత ఈ ఏడాది (2026) డిసెంబర్ మొదటి వారంలో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. కానీ, ఆ తేదీకి సినిమా రావడం కష్టమని చిత్ర నిర్మాతలలో ఒకరైన 'మైత్రీ మూవీ మేకర్స్' రవిశంకర్ యలమంచిలి తెలిపారు. దాంతో ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' విడుదల సైతం వాయిదా పడే అవకాశాలు ఉన్నాయని ఫిల్మ్ నగర్ సర్కిళ్ళలో వినిపించింది. ఎందుకంటే... ఆ సినిమాను వచ్చే ఏడాది (2027) మార్చి 5న విడుదల చేయడానికి ప్లాన్ చేశారు. డిసెంబర్ నెలలో రావాల్సిన 'ఫౌజీ' రెండు మూడు నెలలు వెనక్కి వెళితే... మార్చి 2027లో విడుదలకు సిద్ధమవుతున్న 'స్పిరిట్' కూడా వెనక్కి వెళుతుందని ట్రేడ్ వర్గాలు భావించాయి. అయితే... 'ఫౌజీ' లేటైనా సరే 'స్పిరిట్' లేట్ కాకూడదని, హను రాఘవపూడి సినిమా కంటే ముందు సందీప్ రెడ్డి వంగా సినిమాను రిలీజ్ చేయాలని ప్రభాస్ డిసైడ్ అయ్యారట. అదీ సంగతి. తన కెరీర్‌లో 24వ సినిమా అనుకున్న 'ఫౌజీ'ని వెనక్కి తీసుకు వెళ్లి... 25వ సినిమా అనుకున్న 'స్పిరిట్'ను ప్రభాస్ ముందుకు తీసుకు వస్తున్నారన్నమాట. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న 'స్పిరిట్'ను ముందుగా అనుకున్న ప్లాన్ ప్రకారమే షూట్ చేస్తున్నారు. కానీ, హను రాఘవపూడి దర్శకత్వంలోని 'ఫౌజీ' చిత్రీకరణ ఇంకా పూర్తి కాలేదు. అది సాగుతూ వెళుతోంది. అందువల్ల, వచ్చే ఏడాది వేసవి తర్వాత థియేటర్లలోకి తీసుకు రావడానికి సన్నాహాలు చేస్తున్నారట.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.